GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 10 -7-2025
పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# కల్వకుర్తిలో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం



8లో

### విద్యార్థులతో కలిసి ఏబీవీపీ నాయకుల భారీ ర్యాలీ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఆయా కళాశాలల విద్యార్థులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఓం ప్రకాష్ బెహల్ అనే ప్రొఫెసర్ చె ప్రారంభమైన ఏబీవీపీ నేడు ప్రపంచంలో కొన్ని లక్షల సభ్యత్వాలతో విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక విద్యాసంస్థ ఏబీవీపీ అని అన్నారు. నేటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి

## ఎరువులు అధిక ధరలు అమ్మితే కఠిన చర్యలు

- ఇలా త్రిపాఠి
- ఎరువులను ఆన్లైన్ అమ్మాలి
- రేషన్ కార్డు దరఖాస్తు వివరాలు ఆర్ ఐ లాగిన్ లో పెట్టాలి
- జిల్లా పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్ల మంజూరు

8లో

## శివార్లలో స్నాచర్ల హల్‌చల్!

- నిర్మానుష్య ప్రాంతాలను ఎంచుకుంటున్న దొంగలు
- కొహెడలో స్నాచింగ్ ఘటనతో ఉలిక్కిపాటు
- ఈజీగా మనీ కోసం స్నాచర్ల
- అవతారమెత్తుతున్న కొత్త ముఠాలు

2లో





# రైతన్నా మేలుకో సాగు తీరు మార్చుకో!

### రసాయనాలతో కూడిన సాగు రైతు భవిష్యత్తుకే కాదు, దేశాభివృద్ధికీ ముప్పే

### " మట్టిలో జీవం ఉంటేనే - రైతుకు జీవితం ఉంటుంది !"

2లో

**అనంతపూర్, జూలై 09(క్రైమ్ మిర్రర్)**

పంటకోసం భూమిలో విత్తనం వేయడమంటే భవిష్యత్ పట్ల నమ్మకాన్ని నాటడమే , కానీ భూమిలో మితిమీరిన రసాయనాల వాడకంతో జీవకణాలు నశించిపోతున్నాయి. దీని ప్రభావం పంటలపై మాత్రమే కాకుండా, వ్యవసాయ భవిష్యత్తును, రైతు భవిష్యత్తును , దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుతున్నాయి ఇటీవల కాలంలో భారత్ నుండి విదేశాలకు ఎగుమతి చేసిన పండ్లు, కూరగాయలు, ధాన్యాల్లో హానికర రసాయన అవశేషాలు ఉన్న కారణంగా తిరస్కరణలు గణనీయంగా పెరిగాయి. ఆరోగ్యానికి ప్రమాదకరమైన ఈ అవశేషాల వల్ల భారతీయ ఉత్పత్తులపై అంతర్జాతీయ మార్కెట్లో విశ్వసనీయత తగ్గుతోంది . ఈ తిరస్కరణలు రైతు ఆదాయాన్ని తగ్గించడమే కాదు... దేశ సంపదపై, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ పేరు మీదనూ ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఇది కేవలం రైతుకే కాదు దేశ అభివృద్ధికి కూడా హెచ్చరికే

# శివార్లలో స్నాచర్ల హల్‌చల్!

నగర శివారు ప్రాంతంలోని కొహెడ గ్రామానికి చెందిన వృద్ధురాలు పసుల నర్సమ్మ(65) స్వగృహం కాలనీలోని తన మూడో కుమారుడు శ్రీశైలం ఇంటి నుంచి సమీపంలోని రెండో కుమారుడు యాదగిరి ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్నది. ఈ క్రమంలోనే బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఇబ్రహీంపట్నంకు ఎట్లా పోవాలంటూ ఆమెను బాట అడిగారు.. ఇలా వెళ్లండంటూ ఆమె బాట చూపిస్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారు గుండ్లతాడును లాక్కొని పరారయ్యారు.. అది నిర్జన ప్రదేశం కావడం.. ఎవరు లేకపోవడంతో స్నాచర్లు ఈజీగా అక్కడి నుంచి తప్పించుకుపోయారు.. పట్టణ ప్రాంతంలో పోలీసుల నిఘా పెరగడంతో ఇప్పుడు స్నాచర్లు శివారు ప్రాంతాలపై ఫోకస్ పెట్టారు. అయినా నగరంతో పాటు నగరం బయట చైన్ స్నాచర్లు హల్‌చల్ చేస్తున్నారు. శివారు ప్రాంతాల్లో గతంలో స్నాచింగ్ ఘటనలు అత్యంత అరుదుగా జరిగేవి. నేడు తరచూ జరుగుతున్నాయి. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో చైన్ స్నాచర్లు విజృంభిస్తున్నారు. పోలీసులు చాలా కేసుల్లో పట్టుకుంటూ స్నాచర్లను జైల్లోకి పంపిస్తున్నా, కొత్త కొత్త ముఠాలు స్నాచర్ల అవతరామెత్తుతున్నారు. ఒక్క తులం కొడితే లక్ష రూపాయలు వచ్చేస్తున్నాయి.. వ్యాపారాలు సరిగ్గా లేకపోవడం, రియల్ ఎస్టేట్ వంటి రంగాలు స్తబ్దుగా ఉండడంతో ఆయా రంగాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడే వారికి ఆదాయ వనరులు తగ్గుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఈజీ మనీకి అలవాటు పడ్డ కొందరు స్నాచింగ్‌లు, దొంగతనాల బాట పడుతున్నారు. శివార్లలోని నిర్జన ప్రదేశాల్లో సీసీ కెమెరాల నిఘా ఉండదనే ధీమాతో కొన్ని ముఠాలు ఆయా ప్రాంతాల్లో స్నాచింగ్‌లకు తెగబడుతున్నాయి. రాచకొండ, సైబరాబాద్ పరిధిలో చాలా వరకు గ్రామీణ నేపథ్యం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. ఈ స్నాచింగ్‌లు అనేవి ఆయా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తెలియదు. అలాంటిది స్వేచ్ఛగా తిరుగుతుంటారు. కాగా స్నాచర్లు అలాంటి గ్రామీణ ప్రాంతాలపై పడడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీస్ పెట్రోలింగ్‌ను గ్రామీణ ప్రాంతాల్లోనూ విరివిగా తిరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# రైతన్నా మేలుకో సాగు తీరు మార్చుకో!



**ప్రభుత్వాలు ఆలోచించాల్సింది**

- సాయిల్ బయాలజీ టెస్టింగ్ ల్యాబ్‌లు-ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలి
- బయో ఉత్పత్తులపై నేరుగా రైతుకే సబ్సిడీలు ఇవ్వాలి
- ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్‌ల ద్వారా మార్కెటింగ్ శ్రేణులు అభివృద్ధి చేయాలి
- సుస్థిర వ్యవసాయ శిక్షణ శిబిరాలు-విద్యార్థులు, రైతుల కోసం ఏర్పాటు చేయాలి

?పట్టణాల్లో రైతు మార్కెట్లు -సేంద్రియ ఉత్పత్తులకు ప్రత్యేక స్థానం కల్పించాలి

- ఇన్‌పుట్ -అవుట్‌పుట్ మార్కెట్ లింకేజ్ తో సాగుకి పూర్తి వ్యవస్థను ఏర్పాటు చేయాలి

**మట్టిలో జీవం ఉంటేనే రైతుకు జీవితం ఉంటుంది!**

రైతన్నా నువ్వు భూమిని ప్రేమిస్తేనే, భూమాత నిన్ను ఆదరిస్తుంది. సేంద్రియ వ్యవసాయం చేయడం ఆప్షన్ కాదు, అవసరం.

ఇప్పటికైనా మారుదాం- సేంద్రియ , ప్రకృతి సాగును ప్రారంభిద్దాం ,దీని వలన

- పంట నాణ్యత మెరుగవుతుంది
- ప్రజల ఆరోగ్యం మెరుగవుతుంది
- రైతు ఆదాయం పెరుగుతుంది

?భూమి శక్తి పునరుద్ధరించబడుతుంది

- దేశ భవిష్యత్తు నిలబడుతుంది

మట్టిని కాపాడుకుందాం- ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకుందాం



**జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు**

ఇలాంటి పరిస్థితుల్లో ప్రకృతికి అనుగుణంగా సాగు మార్గాన్ని ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మట్టిలో జీవాలు ఉంటేనే నాణ్యమైన రసాయన రహిత పంటలు పండుతాయి.సారవంతమైన ఆరోగ్యకరమైన మట్టే రైతు కుటుంబానికి శాశ్వత జీవనాధారం అవుతుంది. గత రెండు మూడు దశాబ్దాలుగా తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడుల కోసం రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులను అధికంగా వాడుతున్నారు దీని వల్ల తాత్కాలిక లాభాలు ఉన్నా భారీ ముప్పు దాగి ఉంది అనేది గ్రహించాలి మట్టిలో నుంచి మొదలైన ఈ ప్రమాదం. ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది!

**అంతర్జాతీయ మార్కెట్లలో తిరస్కరణలు:**

**ఇటీవల వల కాలంలో యూరోపియన్ యూనియన్ తిరస్కరించిన బ్యాచ్‌లు:**

భారతీయ కూరగాయల 23% బ్యాచ్‌లను ఈ యు తిరస్కరించింది.

ప్రధానంగా మిరపకాయలు, బీన్స్, బీరకాయ, పుచ్చకాయలు, సుగంధ ద్రవ్యాలపై అత్యదికంగా నిషేధాలు విధించబడ్డాయి.

జెనెటికల్లీ మాడిఫై విత్తనాల వాడకం కంటే స్థానిక దేశీయ జీవ విత్తనాలే మన్నికైనవి వాటిని వాడే విధంగా ప్రోత్సహించాలి



## యోగ కార్యక్రమాల కరపత్రాల ఆవిష్కరణ

చిట్యాల మండల కేంద్రంలో యమ్ ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ యోగ కరపత్రాలు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈనెల 18 న తేదీ ఉదయం 6 గంటల నుండి 8:00 వరకు ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ క్లాస్ నిర్వహించబడును నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ఒత్తిడిని పారదోలి, ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని మరియు జీవశక్తిని పెంపొందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి గౌడ్, గంజి గోవర్ధన్ పాకాల దినేష్, కురుపటి లింగయ్య, బోయ స్వామి, శివ, నరేష్, దిలీప్, లింగస్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** నేలకొండపల్లి సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని నేలకొండపల్లి వాసి పూజారి కొడవటికంటి శివయ్య కోరారు. నేలకొండపల్లి గ్రామ వాసి స్థానిక పూజారి శివయ్య ఈసారి నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ బరిలో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. స్థానికుడిని ప్రజల సమస్యలు తెలిసిన వాడిని ప్రజల మధ్యలో తిరిగిన వాడిని నేలకొండపల్లి సర్పంచ్ గా ఒకే ఒక్కసారి అవకాశం ఇవ్వండి నా నేలకొండపల్లి ని ఎలా అభివృద్ధి చేయాలో చేసి చూపిస్తానని అంటున్నారు. ఈసారి నేలకొండపల్లి సర్పంచ్ బరిలో దిగటం ఖాయమని మా ప్రతినిధితో తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరిస్తానని ఎలాంటి సర్టిఫికెట్స్ దరఖాస్తు చేసిన 48 గంటల్లో దరఖాస్తు దారుల ఇంటికి పంపిస్తానని ఇంటి నిర్మాణం అనుమతులు ఒక్క రోజులో మంజూరు చేసేలా చూస్తానని గ్రామ ప్రజలకు ఎలాంటి పారిశుద్ధ్యం డ్రైనేజీ సమస్య రాకుండా వెంటనే పరిష్కరిస్తానని గ్రామ ప్రజల కోసం ఉచితంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసి మినరల్ వాటర్ సౌకర్యం కల్పిస్తానని నేలకొండపల్లిలో బస్టాండ్ నిర్మాణము అభివృద్ధి తో పాటు పిఎస్సార్ సెంటర్ పాత బస్టాండ్ సెంటర్లలో బస్సు షెల్టర్లు నిర్మిస్తానని గ్రామ పంచాయతీలో నలువైపులా సెంట్రల్ లైటింగ్ సిస్టం అందుబాటులో తీసుకొస్తానని పాత బస్టాండ్ నుండి పెట్రోల్ బంక్ వరకు భక్త రామదాసు ధ్యాన మందిరం వైపు విశాలమైన రోడ్డు నిర్మాణం కోసం కృషి చేస్తానని ఎస్సీ కాలనీ ఎస్సీ బీసీ కాలనీలలో సీసీ రోడ్డు సైడ్లు డ్రైనేజీలు నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నారు. నేలకొండపల్లిలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం కు నూతన భవనం నిర్మించేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నేలకొండపల్లిలో 14 వార్డులలో పర్యటించి ప్రజా సమస్యలు తీర్చుతానని తెలిపారు. నేను పుట్టిన నా నేలకొండపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మాత్రమే సర్పంచ్ గా కావాలనుకుంటున్నానని ప్రభుత్వ సొమ్ము రూపాయి కూడా నాకు అవసరం లేదని కుల మతాలు వర్గ విభేదాలు లేకుండా మీ అందరి వాడిగా నాకు అవకాశం కల్పించాలని మా నేలకొండపల్లి వాసులకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. నేలకొండపల్లి అభివృద్ధి కావాలంటే నన్ను ఎన్నుకోవాలని ప్రజలను వేడుకుంటున్నారు.

# కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి..

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని. ఏఐటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా. నిరసన కార్యక్రమంలో పర్వతలు మాట్లాడుతూనరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు కార్మిక కోడ్ లను తెచ్చి కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలు నశించాలని అన్నారు కార్మిక వర్గ ప్రయోజనాలకు నష్టం కలిగించే చర్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు రోజురోజుకు కార్మిక వేతనాలు పడిపోతున్నాయని నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం ఆకాశానికి ఎక్కి పేద ప్రజలను కార్మికులను ఎక్కిరిస్తున్నాయని ఆయన తెలిపారు. కార్మికుల జీతభత్యాలు పెంచకుండా వారి మౌలిక వసతులను మెరుగుపరచకుండా ఈ దేశ అభివృద్ధి సాధ్యం కాదని దేశంలో కొనుగోలు శక్తి రోజు రోజుకు తగ్గిపోతున్నదని దేశంలో దారిద్రం నిరుద్యోగం పెరిగి దేశ అభివృద్ధి కుంటుపడుతున్నదని ఆయన అన్నారు. దేశ సంపదలో కీలకమైన శ్రమ పాత్ర పోషించే కార్మికులకు సంపదపై హక్కు లేకుండా పోయిందని పనిచేయని పెట్టుబడిదారులకు సంపాదపై హక్కు ఉండడంవల్ల సంపద కేంద్రీకృతమై పేదలు మరింత




పేదలుగా మారుతున్నారని ఆయన వాపోయారు. రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దోపిడి పీడనకు వ్యతిరేకంగా కార్మిక హక్కులకై ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మిక ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు రాజా నగర్ సిపిఐ మండల కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ షఫీ సత్యనారాయణ కాజా పాండు భవన నిర్మాణ కార్మికులు మున్సిపల్ ఆశ కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

- రైతు, కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**భూదాన్ పోచంపల్లి, జూలై 09(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తక్షణం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు. బుధవారం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశ వ్యాపిత సమ్మెలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన వందలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి భువనగిరి చౌరస్తాలో రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించిన అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేసి నెలవారి కనీస పెన్షన్ రూ. 9 అందించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాలకు సామాజిక భద్రత కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, జాతీయ పెన్షన్ పథకం, ఏకీకృత పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని అన్నారు. బోనస్, ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపులకు సంబంధించిన పరిమితులన్నింటినీ తొలగించాలనీ, గ్రాట్యుటీ పరిమాణాన్ని పెంచాలని కోరారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలకు దరఖాస్తు చేసిన 45 రోజుల్లో రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలను నియంత్రించి ఆహారం, మందులు, వ్యవసాయ వనరులు, యంత్రాలు వంటి అత్యవసర వస్తువులపై జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలని, ఆహార భద్రతకు హామీ ఇచ్చి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పర్చాలని డిమాండ్ చేసినారు. ప్రభుత్వ



రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని అన్నారు. ఎరువులు , విద్యుత్ సబ్సిడీలపై రైతులకు చట్టపరమైన హామీ ఇవ్వాలని అన్నారు. సమగ్ర రుణ మాఫీ, పంట బీమా పథకాలు అమలు చేయాలని, చారిత్రిక రైతుల ఆందోళనను నిలిపివేసిన సమయంలో ఎస్కే ఎమ్కు కు కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసినారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో పెట్టాలని, అందరికీ ఉచిత విద్యా, వైద్యం, నీరు, గృహవసతి అందించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాద్ విష్ణు రైతు సంఘం నాయకులు పగిళ్ల లింగారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక జగన్ మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ అంజమ్మ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు స్వామి శంకర్ ఉపేందర్ అంగన్వాడి ఉద్యోగులు వసంత పారిజాత శోభ కవిత భవన నిర్మాణ సంఘం నాయకులు లింగయ్య నరేష్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు సత్తయ్య ధనుంజయ ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి సిఐటి నాయకులు బుగ్గ లక్ష్మయ్య గూడూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన ప్రిన్సిపాల్ బి. మాతేశ్వరి. ఈ సందర్భంగా విద్యార్థి కౌన్సిలర్ మంగ్య నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్క దూరంగా ఉండి డ్రగ్స్ రహిత సమాజంలో పాలు పంచుకోవాలని కోరారు, అదేవిదంగా డ్రగ్స్ అమ్మేవారు విద్యార్థులను, గ్రామాల్లోని యువత నే లక్షంగా చేసుకొని వారి స్వలాభం కోసం విక్రాయించటం జరుగుతుంది. కావున ప్రతి విద్యార్థి అప్రామతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ ఎం.మాదవి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అండగా నిలుద్దాం

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ నసీం సుల్తానా

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వృద్ధులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ నసీం సుల్తానా అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్కర్నూల్ సెక్రెటరీ నసీం సుల్తానా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని గవర్నమెంట్ ఓల్డ్ ఏజ్ హెూమ్ (డి డబ్ల్యూ ఓ మరియు పిబిఎస్ కో మేనేజ్మెంట్)ను సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడుతూ.. వారి యొక్క యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరిని స్వయంగా వారి వివరాలు, వారికి కల్పిస్తున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మా సంస్థ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు వండిన ఆహార పదార్థాలను వృద్ధులతో కలిసి తిన్నారు. వృద్ధాశ్రమం యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆశ్రమ నిర్వాహకులను సూచించారు. వృద్ధాశ్రమం నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పీ.వెంకటయ్య, వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ బి.పద్మ, వృద్ధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సబ్ జైలు ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ నసీం సుల్తానా సందర్శించారు. ఖైదీలతో వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను వంటగదిని, వంటలను పరిశీలించారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.





## కల్తీ కల్లు తాగడం వల్ల అస్వస్థతతో చికిత్స పొందుతున్న సత్యనారాయణ ను పరామర్శించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, జులై 09 (క్రైమ్ మిర్రర్) :** రాందేవ్ రావు హాస్పిటల్ లో కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న సత్యనారాయణను జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పరామర్శించి, ఆస్పటల్ సీఈఓ యోబు ని కలిసి పరిస్థితులను తెలుసుకున్నారు. 12 మంది కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతతొ తమ హాస్పిటల్ కి వచ్చారని వారిలో 11 మందిని నిమ్స్ హాస్పిటల్ కి తరలించామని ఒకరికి వైద్యం చేస్తున్నామని వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు యోబు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ కూకట్‌పల్లి, శేర్లింగంపల్లి నియోజకవర్గంలో కల్తీకల్లు, గంజాయి యొక్క ప్రభావం పేద ప్రజల పై, యువతపై అధికంగా ఉందని ఆప్కారి వ్యవస్థ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అక్రమంగా కల్తీ కల్లు, మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారికి ఎటువంటి రాజకీయ అండ ఉన్నా వారి పై కఠిన చర్య తీసుకోవాలని తల్లిదండ్రులు కూడా వారి పిల్లలపై నిఘా ఉంచుకోవాలని కోరారు. కల్తీ కల్లు అమ్మిన వారిని పోలీసు అధికారులు వెంటనే అరెస్టు చెయ్యాలని అట్టి కల్లు దుకాణాలను వెంటనే సీజ్ చేయాలని ఎటువంటి రాజకీయ వత్తిడిలతో దోషులను వదిలేస్తే జనసేన పార్టీ ఉపేక్షించదని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్ పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## డి ఏ లు విడుదల చేసి, పి ఆర్ సీ ని వెంటనే ప్రకటించాలి..

**టి ఎస్ యు పి ఎఫ్**

**కూకట్ పల్లి, జులై 09 (క్రైమ్ మిర్రర్) :** ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన 5 డి ఎ లు, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని టీఎస్ యు టి ఎఫ్ మేడ్చల్ జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం కుకట్ పల్లి మండలంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుకట్ పల్లి, దయర్ గూడ, వివేకా నగర్, కెపిహెచ్బి, తదితర పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు.ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం పాఠశాల పరిరక్షణ కోసం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్ట్ లు భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల సర్దుబాటును నిబంధనల పద్ధతిలో నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వం కు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు విట్టల్ గౌడ్, గౌరవ అధ్యక్షులు మస్తాన్, టి ఎస్ యు టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి
- రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి
- జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు,సిపిఐ గుండాల మండల కార్యదర్శి అనంతుల రామచంద్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా గుండాల బస్టాండ్ చౌరస్తాలో గంటసేపు రాస్తారోకో నిర్వహించి మండల తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాద,కార్పొరేట్ల అనుకూల విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు. కనీస వేతనం,సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కు లేబర్ కోడ్ ల ద్వారా కాలరాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేశారని విమర్శించారు.కులం,మత,అస్తిత్వ భావజాలంతో రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని తెలిపారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని,రైతులు పండించిన ప్రతి పంటకు కేంద్రం



గిట్టుబాటు ధరల చట్టం చేయాలని,ఉపాధి హామీ పథకం పనుల్లో కార్మికుల కనీస రోజు కూలి 600 రూపాయలు,పని దినములు 200 రోజులకు పెంచాలని అన్నారు. ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని,గ్రామ పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలని,కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని, మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి కనీస వేతనం అమలు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ కార్డులను వెంటనే విడుదల చేయాలని,పెండింగ్లో ఉన్న క్లైమ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి ప్రమాద భీమా,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పడకంటి సత్యనారాయణ,సిపిఐ మండల నాయకులు పులి నర్సయ్య, ఏఐటియుసి మండల కార్యదర్శి మోహన్,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఇటిక్యాల పరశురాములు, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి బత్తిని బిక్షం, స్వామి, శ్రీశైలం,తూనం యాదయ్య, జంపాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న రాఘవేందర్ రెడ్డి

- చిత కంటి వైద్య శిబిరాలతో లబ్ధి పొందుతున్న నిరుపేదలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఐక్యత ఫౌండేషన్.. శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ లో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వస్తోంది. నియోజకవర్గ పరిధిలోని ఆయా కంటి సమస్యలతో బాధపడుతున్న అన్ని మండలాల కు చెందిన ప్రజలు కంటి వైద్య శిబిరంలో పాల్గొని తమ తమ కంటి సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కి పేద ప్రజల పట్ల చూపిస్తున్న ప్రేమకు మంత్రముగ్ధులయ్యారు. గత రెండు రోజులుగా 52మంది.కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా సర్జరీలు పూర్తి చేశారు. ఐదవ రోజు వెయ్యి మందికి పైగా కంటి శిబిరాన్ని సందర్శించగా 7వందల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 35 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేశారు. 350 పైగా ఉచిత కంటి అద్దాలు అందజేశారు. ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని ఉచితంగా పేద ప్రజలకు అందిస్తున్న సుంకిరెడ్డి సేవలను ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఏళ్లకాలంగా డబ్బులు లేక శస్త్ర చికిత్సలు చేయించుకోలేక బాధపడుతున్న వారికి ఈ వైద్య శిబిరాలు ఎంతో దోహదపడుతున్నాయని పలువురు కొనియాడుతున్నారు. గత ఐదు రోజులుగా మొత్తం 4 వేల మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా,




2900 కి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 155 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేయడం జరిగిందని,1550 కి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. మరో రెండు రోజులు శుక్రవారం వరకు ఉచిత కంటి వైద్య శిబిరం కొనసాగుతుందని కంటి సమస్యలు బాధపడుతున్న ప్రతి ఒక్కరూ శిబిరాన్ని సందర్శించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ డాక్టర్ అలెక్స్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, శ్రీపతి, శేఖర్, రాఘవెంధర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి

**కూకట్ పల్లి, జులై 09 (క్రైమ్ మిర్రర్) :** ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించారు. ఈ మేరకు బుధవారం గాంధీభవన్లో ఆయన జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 15 లోపు పార్టీ సంస్థాగత నిర్మాణంపై ఏర్పాట్లు పూర్తి చేయాలని అధిష్టానం ఆదేశాల మేరకు సమావేశాన్ని మంత్రులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టి పి సి సి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధారసింగ్, శ్రీనివాస్ గుప్తా, యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



# స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చెయ్యండి

బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, జులై 09 (క్రైమ్ మిర్రర్) :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాలలో భాగంగా మేరా యువభారత్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 :30 నిమిషాలకు రక్తదాన శిబిరంను ఆల్విన్ కాలనీ డివిజన్, భూదేవిహిల్స్ కాలనీ, ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ,ఎన్ రామచందర్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువమోర్చా ప్రబారి కాసం వెంకటేశ్వర్లు యాదవ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ విచ్చేస్తున్నారు అన్నారు. కావున రక్తదానం ప్రాణదానం అనే మహోత్తర కార్యక్రమంలో పాల్గొని ప్రాణదాతలు కావాలని యువతను కోరుతున్నాను అన్నారు. అలాగే బిజెపి నాయకులు కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు, రామచందర్ రావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని జూలై 9న ఏర్పాటుచేసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

- సుందరయ్య పార్క్ నుంచి ఇంద్ర పార్క్ వరకు ర్యాలీ
- పాల్గొన్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, జులై 09 (క్రైమ్ మిర్రర్) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా కలిసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ టియు కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ, సుందరయ్య పార్క్ నుంచి భారీ ఎత్తున అన్ని యూనియన్ నాయకులు కార్మికులు, మహిళలలు, అధిక సంఖ్యలో పాల్గొని ఇంద్ర పార్క్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. కార్మికులకు ఎలాంటి నష్టం జరిగిన సహించేది లేదని నిత్యం కార్మికులకు కావలసిన అన్ని వసతులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులను మోసం చేయడానికి కొత్త కోడ్లను తీసుకొస్తుందని వెంటనే కేంద్రం స్పందించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేనిపక్షంలో కార్మికులమంతా కలిసి ఢిల్లీలో జంతర్మంతర్ దగ్గర ధర్నా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు, జీడిమెట్ల కస్టర్ కమిటీ, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై సంఘటితంగా గళం విప్పిన కార్మికలోకం

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్




**బాలానగర్, జులై 09 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోనీ నర్సాపూర్ ఎక్స్ రోడ్ నుండి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీకి సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ టిఫిసిసి లేబర్ సెల్, ఐ ఎన్ టీ యు స్నిందాడి సుదర్శన్ రెడ్డి లు, సబ్బని భాస్కర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నుండి కార్మికుల పొట్ట కొడుతూ కార్పొరేట్ గద్దలకు పెడుతున్నారు అని, దాంట్లో భాగంగానే కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని అన్నారు. కార్మికులకు యూనియన్ పెట్టుకునే అవకాశం లేకుండా చేస్తుంది. కార్మికులకు సేవంత్ పే కమిషన్ ప్రకారం రూ.27,650 కనీసం ఇవ్వాలని చెపుతుంటే, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఫ్లోర్ లెవల్ కనీస వేతనాల కమిటీ ల ఆధ్వర్యంలో దేశ ప్రధాని కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ 178లు ఉండాలని, అంటే నెలకు రూ4,658లు ఉండాలని చట్టం చెసారు. ఇది కార్మికుల మీదా కేంద్ర ప్రభుత్వం కీ ఉన్న ప్రేమ అని ఆవేదన వ్యక్తం చెసారు. దేశం లో నిత్యావసర ధరలు బగ్గు మంటున్నాయి ధరలకు తగ్గట్లు గా దేశం లోని ప్రతి కార్మికులకు కనీస వేతనం రూ 26,000లు ఇవ్వాలని సమ్మె సందర్భంగా డిమాండ్ చెసారు. స్కిం వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తుంచాలని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని లేని పక్షం లో బీజేపీ ప్రభుత్వం ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీ లు తగిన బుద్ధి చెప్పే వరకు ఊరుకోరు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు సీఐటీయూ నుండి అనిత, సబియా, వి. వెంకట్ నర్సయ్య, మల్లేష్, యాదవరెడ్డి, మహిళా సంఘం మండల కార్యదర్శి ఏ. విజయ, అధ్యక్షులు రాలు సుగుణ,డివై ఎస్ ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, కర్కల ఉపేందర్ రెడ్డి, కాస నర్సింహా యాదవ్, కావలి గోపాల్, మండల సంపత్ కుమార్, సాయిపేట మల్లేష్, గోకర్ల లక్ష్మి నారాయణ, మోహన్ రావు,రమణ, నాగరాజు, లక్ష్మి, వనిత, స్వాతి, మౌనిక, వినోద, లక్ష్మి భాయ్, విజయ లక్ష్మి, సుమలత, భాషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి పొందెందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్



**కూకట్ పల్లి, జులై 09 (క్రైమ్ మిర్రర్) :** మహిళలు అన్ని రంగాలలో స్వయం ఉపాధి పొందెందుకు వారికి తగిన ఆర్థిక సహాయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ ఇందిరా మహిళ శక్తి వేడుకలలో భాగంగా పాపిరెడ్డి నగర్ లోని శ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలో జీహెచ్ఎంసీ పీఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో సీఓ సుజాత ఎంటమాలజీ ఏఈఓ తేజస్విని సమక్షంలో ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య పాపిరెడ్డి నగర్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు డీఎఫ్ఎల్ టీవీ పద్మ, ఉట్ల శోభా రాణి, సభ్యులతో జరిపిన సమావేశంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలని దృక్పథంతో వడ్డీ లేని రుణాన్ని ఒక మహిళకు ఒక లక్ష నుండి రెండు లక్షల వరకు, ప్రతి ఒక సంఘానికి ఒక లక్ష నుండి రూ.20 లక్షల వరకు ఇచ్చి వివిధ వ్యాపార వృ త్తుల్లో కొనసాగి స్వయం ఉపాధిని పొందేలా ఈ ఇందిరా మహిళా శక్తి పథకం ఉపయోగపడుతుందని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఇదే విషయమై పీ రాజశేఖర్ పూర్తిగా వివరించారని, ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఈ వర్షాకాలంలో దోమల నివారణకు సంబంధించి ఏంటమాలాజీ సూపర్వైజర్ నరేష్ చాలా చక్కగా సభ్యులకు వివరించారని, మన ఇంటి ఆవరణలో కాని ఇంట్లో కాని అపరిశుభ్రమైన నీటి నిల్వలను ఉంచకూడదని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని, అధికారులను మహిళలు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, యాకయ్య,(ఆర్పీలు) రాణి, స్వాతి, స్వర్ణలత తదితరులు పెద్ద సంఖ్యలో మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ శిరీష బాబురావు



**కూకట్ పల్లి, జులై 09 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని 15వ ఫేజ్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజ్ అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్ శిరీష బాబురావు శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ శిరీష బాబురావు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తాం అని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎన్ విరామ్ ప్రసాద్, వెం హెచ్ వెంకటరాజు, జీవానందం, శ్రీనివాస్, సత్యనారాయణ స్థానిక నాయకులు భాస్కర్, సుశీల్, అనిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే సహించేది లేదు

- కల్తీ కల్లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 09 (క్రైమ్ మిర్రర్) :** శంషిగూడ, హైదర్ నగర్ పరిసర ప్రాంతాలలో గత ఆదివారం నుండి స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంత మంది అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, బాధితులు ఇంకా ఎక్కువ ఉండవచ్చు అనే అనుమానంతో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి సాయి చరణ్ కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించి, స్థానికులతో మాట్లాడి గత రెండు మూడు రోజులనుండి కల్లు తాగి వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్న బాధితులను గుర్తించి వారి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించి, వారిని వెంటనే నిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంతమందికి అదే రోజు ఎలాంటి అనారోగ్య లక్షణాలు లేకపోయినా, మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరికి అనారోగ్య సమస్యలు బయటపడ్డాయి అని అన్నారు. వారికి బీపీ పడిపోవడం, వాంతులు, విరేచనాలు, వంటి లక్షణాలతో అస్వస్థతకు గురవ్వడంతో హాస్పిటల్ కు తరలించడం జరిగిందని అన్నారు. అస్వస్థతకు గురైన రోగులకు తెలంగాణ ప్రభుత్వం నిమ్స్ లో ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పించింది కాబట్టి కొంతమంది అవగాహన లేక సమస్య గురించి సమాచారం తెలియని రోగులను గుర్తించి వారిని నిమ్స్ హాస్పిటల్ కు తరలించామని అన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని, నిందితులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలామంది నిజాయితీగా వ్యాపారం చేసేవారు కూడా ఉన్నారని, ఒక్కరూ చేసిన తప్పుకు అందరిని నిందించడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, లక్ష్మమ్మ, శివ, బాబు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న మంత్రుల రాక

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న మంత్రులు
- మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఈనెల 11న మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు పార్లమెంటు సభ్యులు మల్లు రవి లు కల్వకుర్తి నియోజకవర్గం లో రూ.189 కోట్ల విలువగల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారని, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సిం తో కలిసి బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొట్ర గేటు నుండి కల్వకుర్తి పట్టణానికి నాలుగు లైన్ల రహదారి సెంట్రల్ లైటింగ్, వెల్దండ మండల కేంద్రం నుంచి శిరసనగండ్ల రహదారి కొట్ర గేటు నుంచి తలకొండపల్లి వరకు గల దొంగ రోడ్డును విస్తరణ పనులకు శంకుస్థాపనతోపాటు కల్వకుర్తిలో సర్వేనెంబర్ 99 లో గల నాలుగు ఎకరాల భూమిలో 100 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా మాడుగులలో 30 పడకల ఆసుపత్రి కి భూమి పూజ అనంతరం 250 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తారని అన్నారు. కల్వకుర్తి పట్టణంలో మహిళా సంఘాలకు శ్రీనిధి ద్వారా ఆరు కోట్ల రుణాల చెక్కును మంత్రులు అందజేస్తారని చెప్పారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్ మోతిలాల్ నాయక్ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, యాటా నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూ బ్యాగ్స్ పంపిణీ.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని శివన్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ఉచితంగా షూ, స్కూల్ బాగ్ లను బుధవారం పంపిణీ చేశారు. దాత నెర్లకంటి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు షూ, బ్యాగ్ లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, తాను పుట్టిపెరిగిన గ్రామంలో చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని సహాయక కార్యక్రమాలను అందిస్తానని అన్నారు. విద్యార్థులకు అందించిన సహాయానికి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, నెర్లకంటి శ్రీనివాస్ ని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిట్యాల సబితయాదగిరి రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్, శివన్నగూడ రైతు సేవ సహకార సంఘం సింగిల్ విండో చైర్మన్ బాలం నరసింహ, నాయకులు మాకం చెన్న కేశవులు, వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాకం చంద్రశేఖర్, ఎం.వెంకట్ రెడ్డి, ఊరా శ్రీనివాస్, ఎం.యెల్లయ్య, కలకొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# మార్నింగ్ వాక్ తో జనం చెంతకు ఎమ్మెల్యే

- రోడ్డు నిర్మాణంలో స్థలాలు కోల్పోయే బాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యేలిబి
- రోడ్డు నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తాం

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి మున్సిపల్ కేంద్రంలోని నాగవరం బైపాస్ కొత్తకోట రోడ్డు నుంచి %ుజ% బిల్డింగ్, మెడికల్ కాలేజ్ మీదుగా పాలకేంద్రం పెబ్బేర్ రోడ్డు వరకు నిర్మించే బైపాస్ రోడ్డులో మార్నింగ్ వాక్ చేపట్టిన వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 38 సంవత్సరాల తరువాత ఆత్మీయ కలయిక

**రంగారెడ్డి.జూలై 9(క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా హయత్నగర్ మండలంలోని తారామతిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987బ్యాచ్ పూర్వ విద్యార్థులు 38 సంవత్సరాల తరువాత మంగళవారం స్థానిక ఫంక్షన్ హాల్ లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వవిద్యార్థులు అందరు హాజరయ్యారు.38 సంవత్సరాల తరువాత కలయిక ద్వారా ఒకరికొకరు ఆత్మీయ అలింగనం చేసుకున్నారు.బాల్య మధురస్మృతులు గుర్తుచేసుకున్నారు. ఆనాటి ప్రధానోపాధ్యాయులు దుర్గాదాస్ ను సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. స్వర్గస్తులైన గురువులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు దూదల రమేష్ గౌడ్, దూదల ఈశ్వర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, మూలం లక్ష్మీనారాయణ, మూల సుధాకర్, మూల మహేష్,రంగా వెంకటేష్, బలవంత్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఉపేందర్, బ్రహ్మ చారీ, శ్రీనివాస చారీ, ఊర్మిళ, రమాదేవి, విజయలక్ష్మి, జుబేదా, మురారి, బాలరాజు, వీరేశం, వెంకటేష్, గడ్డం ఉపేందర్, విజయ్ కుమార్, వీరస్వామి, రమేష్, బాలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





# రైతు కిసాన్ మార్కెట్ ఏర్పాటు

**భూమి నీ పరిశీలించిన జిల్లా కలెక్టర్: ఇలా త్రిపాఠి**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలో జిల్లా కలెక్టర్ మండల పరిధిలో రైతులు పండించిన ఆర్గానిక్ కూరగాయల మార్కెటింగ్ చేయడానికి రైతు కిసాన్ బజార్ ఏర్పాటు చేయుట కొరకు చిట్యాల గ్రామ శివారులోని లాయర్ శోభన్ బాబు పొలం దగ్గర్లో సర్వేనెంబర్ 471 గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోక్ రెడ్డి, చిట్యాల తహసిల్దార్ జి కృష్ణ నాయక్,ఆర్ఐ అమర్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం

**వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య**

**భువనగిరి, జూలై 09(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. మండలంలోని చీమల కొండూరు, పెంచికల్ పహాడ్ ,నందనం, గ్రామాలలో ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో గ్రామీణ నిరసనలు తెలియజేయడం జరిగింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రజలపై భారాలు మోపి ఇబ్బంది పెడుతున్నది, అదేవిధంగా చట్టంలో ఉన్న 44 లేబర్ కోడ్లను 4గా..సవరణ చేసి కార్మికులకు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ద్వారా వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితి మెరుగుపడుతున్న దశలో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నది. అందులో భాగంగా మోడీ ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో కోత విధించినది అదేవిధంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో 10 గంటల పనిని అమలు చేస్తున్న పరిస్థితి ఉన్నది ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేసి వారికి ఈఎస్ఐ పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సిలువేరే ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బోడ ఆంజనేయులు ప్రజానాట్యమండలి మండల అధ్యక్షురాలు కొల్లూరు శ్రావణి, రైతులు మంగ మల్లేష్ జీడికపల్లి ఎల్లయ్య బిక్షపతి రావుల అంజయ్య మల్లేష్ కొల్లూరి సిద్దిరాజు ఇక్కిరి సోములు మారాను ప్రభాకర్ వ్యవసాయ కార్మికులు పల్లెర్ల పోచయ్య మంగ పాండు సిహెచ్ సత్యనారాయణ గోపి సాయిలు బి సుభాష్ జే ఐలయ్య టి రాజు కే మల్లేష్ వి యాదయ్య వీ రాంబాబు ,నాగులు, చంద్రయ్య సుగుణమ్మ ,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లాలో నేటి నుంచివనమహోత్సవం

**మానవాళికి ప్రాణ వాయువునిచ్చి మనుగడనిచ్చే చెట్లను ప్రతి మానవుడు విరివిగా పెంచాలని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు.**




**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ఇకో పార్కులో చెట్లు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇంచార్జి విజయేంద్ర బోయి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, డి.ఎఫ్.ఓ సత్యనారాయణతో కలిసి శాసన సభ్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏది ఉన్నా లేకున్నా సమస్త మానవాళి జీవనానికి ప్రాణ వాయువు అవసరం ఉంటుందని అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను విరివిగా నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. పర్యావరణం సమతుల్యంగా ఉండటానికి 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలని, కానీ వనపర్తి జిల్లాలో 18-19 శాతం మాత్రమే ఉందని దీనిని 33 శాతానికి పెంచడానికి జిల్లాలోని ప్రజలందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. జిల్లాలోని ప్రతి విద్యార్థి, యువత తమ ఇళ్లలో, పొలాల్లో ఎక్కడ స్థలం ఉంటే అక్కడ చెట్లు నాటాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ఇళ్ల వాకిలిలో మొత్తం బండలు, కాంక్రీట్ వేసుకోకుండా కొంత స్థలం మొక్కలు నాటేందుకు ఉంచుకోవాలని సూచించారు. ఇళ్లలో పెళ్లి అయిన, పుట్టిన రోజు జరుపుకున్న మరే ఇతర శుభ కార్యక్రమాలు జరుపున్న ఆరోజుకు గుర్తుగా మొక్కలు నాటడం మరచిపోవద్దని తెలియజేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ (వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ ) విజయేంద్ర బోయి మాట్లాడుతూ రాష్ట్రంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను పాటించేందుకు వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని జిల్లా ప్రజలను సూచించారు. వృక్షో రక్షిత - రక్షితః అనే నానుడి ప్రకారం చెట్లను మనం కాపాడితే మనలను చెట్లు కాపాడతాయని కలెక్టర్ అన్నారు. వనపర్తి జిల్లాలో ఈ సంవత్సరం 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ఆయా ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యార్థులు అందరూ ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలని తెలియజేశారు. ప్రతి ఇంటి ముందు, పొలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాల, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది అందరూ పాల్గొని తల ఒక మొక్కను నాటారు.

# చిట్యాల పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**లేబర్ కోడ్ ను రద్దు చేయాలి**

**కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి**

**తుమ్మల వీరారెడ్డి**

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు రకాల లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు సిఐటీయు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కనక దుర్గ సెంటర్ లో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా 26000/-రూపాయల వేతనం ప్రతి కార్మికుడికి ఇవ్వాలని కోరారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా పన్నెండు గంటల పని దినాలు తీసుకురావడం అంటే యాజమాన్యాలకు, పెట్టుబడి దారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం లో మోడీ బాటలోనే రేవంత్ రెడ్డి సర్కారు ప్రయాణం చేస్తున్నదని విమర్శించారు. జిట్ట నగేష్ అధ్యక్షుతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం నాయకులు ఐతరాజు నర్సింహా,అరూరి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు దాడి అరుణ, పైళ్ల పద్మ, ఆశా వర్కర్లు సంఘం నాయకులు జయమ్మ,మంకాల పద్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి, రుద్రవరం నర్సింహా, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మంకాల బాలమ్మ, లింగయ్య, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏళ్ల మారయ్య, కల్లూరి నారాయణ రెడ్డి, లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అజీజ్,ఐడియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పబ్బు స్వామి, నాగయ్య,భవన నిర్మాణ కార్మక సంఘం నాయకులు వడ్డెపల్లి శంకర్, సుక్క నర్సింహా, హమాలీ సంఘం నాయకులు దూడెల యాదయ్య, మల్లేశం,వి ఓ ఏ ల సంఘ నాయకులు లక్ష్మి ,ది క్లాత్ అండ్ రెడిమేడ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోహన్ రెడ్డి, అజీజ్, ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ నాయకులు బరాల స్వామి,బద్దుల రమేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఎరువులు అధిక ధరలు అమ్మితే కఠిన చర్యలు

- ఇలా త్రిపాఠి
- ఎరువులను ఆన్లైన్ అమ్మాలి
- రేషన్ కార్డు దరఖాస్తు వివరాలు ఆర్ ఐ లాగిన్ లో పెట్టాలి
- జిల్లా పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్ల మంజూరు

**నార్కట్ పల్లి క్రైమ్ మిర్రర్:** భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను మూడు రకాలుగా విభజించుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం నాడు నార్కట్పల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భూభారతి చట్టంలో వచ్చిన దరఖాస్తులను,సాదా బైనామాలు, తిరస్కరణకు గురైనవి దరఖాస్తులు మూడు భాగాలుగా విభజించుకొని ప్రతిరోజు వివరాలు స్ప్రెడ్ షీట్లో పంపించాలని అధికారులను ఆదేశించారు.నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆర్ఐ లాగిన్ లో పరిశీలించి రేషన్ కార్డులపై తహసిల్దార్ కార్యాలయంలో తీసుకున్న చర్యల ను పరిశీలించారు.దరఖాస్తుల పరిశీలన పరిష్కారం పై పకు సూచనలు చేశారు.మీసేవ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారము ఫీజులు తీసుకోవాలని మీసేవ ఆపరేటర్ ను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు నాలుగు తరగతి గదులకు మరమ్మతులు అవసరమని గుర్తించి వాటిని ఆధునీకరించాలని బాలురు బాలికలకు మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.తదనంతరం రైతు మిత్ర ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి అన్ని రకాల ఎరువులను ఆన్లైన్లోనే అమ్మాలని ఆఫ్ లైన్ లో అమ్మవద్దని యాజమాని ఆదేశించారు. ఎరువుల గోడన్ తనిఖీ చేసి ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఎరువులు అమ్మాలని లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ డిఈఓ బిక్షపతి,డిఎస్ఓ వెంకటేశం,మత్స్య శాఖ ఏడి చరిత, నార్కట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్,ఆర్ ఐ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.







# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదపడుతున్నాయి..

- ఏసీపీ నరేష్ రెడ్డి

**బాలానగర్, జులై 09 (క్రైమ్ మిర్రర్) :**బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రంగారెడ్డి నగర్ హనుమాన్ దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీకెమెరాలను బుధవారం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నర్సింహా రాజు తోకలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసుశాఖ తీసుకుంటున్న వివిధ రకాల చర్యలపై అవగాహన కల్పిస్తుండటం వల్లనే అన్నివర్గాల ప్రజలు ముందుకువచ్చి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించిన పలువురిని ఈ సందర్భంగా ఏసీపీ అభినందించారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణకు, నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చున్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బాలానగర్



పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు, స్థానికులకు, భక్తులకు, నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు. ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, సరళ, వినోద్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

మండల సెంటర్లలో మరియు ప్రతి హై స్కూల్ సెంటర్లో ఏబీవీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భారతదేశానికి స్వతంత్రం కంటే ముందు దేశం కోసం స్వతంత్రం కోసం జాతీయ జెండా కోసం కొన్ని వేల మంది తమ ప్రాణాలను అర్పించిన మన భారతదేశ చరిత్ర అన్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత 1949 నుంచి నేటి వరకు 42 మంది ఏబీవీపీ కార్యకర్తలు దేశం కోసం, సమాజం కోసం, విద్యార్థుల కోసం తమ ప్రాణాలను అర్పించారని అన్నారు. అదేవిధంగా విశ్వవిద్యాలయాల్లో నక్సలైట్లు ఎంతోమంది తీవ్రవాద సంస్థలకు చెందినటువంటి వ్యక్తులు విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి విద్యార్థులను పాటలతో ఆటలతో ప్రేరేపించి వారిని నక్సలిజం వైపు అడవి బాట పట్టించడం జరిగిందని, దీనిని అడ్డుకున్నటువంటి కల్వకుర్తి వాస్తవ్యులు నేరేడు చంద్రా రెడ్డి, కల్వకోలు కృష్ణ వర్ధన్ రెడ్డి ని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హాస్టల్లో ఉన్నటువంటి ఏబీవీపీ కార్యకర్తలపై కాల్పులు జరిపి చంపడం జరిగిందని అన్నారు. ఈ రకంగా చెప్పుకుంటూ పోతే దేశంలోకి బంగ్లాదేశ్ నుంచి చొరబడుతున్నటువంటి తీవ్రవాదులను అడ్డుకోవాలని నేపథంతో కేంద్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా లక్ష మంది విద్యార్థులతో పురవీధులలో తిరుగుతూ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభతో ఆ రాష్ట్ర ప్రజలకు ధైర్యం ఇవ్వడం అదే రకంగా కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసరడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా భారతదేశానికి స్వతంత్రం కోసం 1857లో మొట్టమొదటగా స్వతంత్ర సంగ్రామాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో సిపాయిల తిరుగుబాటుగా వక్రీకరించింది కానీ ఏబీవీపీ మొదటి స్వతంత్ర సంగ్రామ యుద్ధానికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2007లో దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాకి ప్రతి మండలానికి ప్రతి గ్రామానికి ప్రతి హై స్కూల్ సెంటర్ కి ఏబీవీపీ రథయాత్ర పేరుతో అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించి మారుమూల గ్రామంలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థికి కూడా అది సిపాయిల తిరుగుబాటు కాదు దేశ స్వతంత్రం కోసం ప్రారంభమైనటువంటి మొట్టమొదటి స్వతంత్ర సంగ్రామయుద్ధంగా తెలియజేసినటువంటి ఘనత ఏబీవీపీ దే. పాలమూరు జిల్లాలో గతంలో ఆకలి కేకలతో కరువు కాటకాలతో అల్లాడుతున్న పాలమూరు జిల్లా ప్రజలను రైతులను దృష్టిలో ఉంచుకొని జల ఉద్యమ పాదయాత్ర పేరుతో అలంపూర్ నుంచి నల్లమల్ల అచ్చంపేట అడవుల వరకి పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలమూరు జిల్లా ప్రజల గోస వినిపించినటువంటి చరిత్ర ఏబీవీపీ ది అదేవిధంగా పాలమూరు జిల్లాలోని కోడంగల్ కోస్గి ప్రాంతాలలో రెండు గ్లాసుల పద్ధతిని మరియు వలసను ఆపడం కోసం ఏబీవీపీ సంవత్సరం పాటు సామాజిక సమరసత అనే పేరుతో అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కోడంగల్ కోస్గి ప్రజల యొక్క గోడును వినిపించినటువంటి చరిత్ర ఈ రకంగా చెప్పుకుంటూ పోతే దేశ సమస్యల కోసం పైన కానీ సామాజిక సమస్యల పైన గాని విద్యార్థుల సమస్యల పైన గాని నిరంతరం ముందుండి పోరాడుతున్న విద్యార్థి సంస్థ ఏబీవీపీ. కావున రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాల్లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిలు మోహన్, హరికృష్ణ, పూర్వ కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇతర కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

